# సత్యవాక్యం

# THE WORD OF TRUTH

క్రైస్తవ తెలుగు మాసపత్రిక

**APRIL - 2004**

క్రీస్తు సంఘముల సహ సమర్పించుచున్న

T E J A T V

M A A T V

## సత్యవాణి
## టి.వి. కార్యక్రమములను

ప్రతి మంగళవారం : ఉదయం 6:30 గం॥లకు

**మా టి.వి.**లోను

ప్రతి శనివారం : ఉదయం 6:30 గం॥లకు

**తేజ ఛానల్** లోను చూడండి.

ప్రతి గురువారం : **SITI కేబుల్ & IN కేబుల్‌లో**

ఉదయం 7:00 గంటలకు,

సాయంత్రం 5:30 గంటలకు

కాకినాడలో మాత్రమే చూడండి.

ప్రసంగీకులు : Bro. **జాషువా గూటం**

సత్యసువార్తను వినండి !!

మీ బంధు మిత్రులకు విన్పించండి !!!

# సత్యవాక్కు

THE WORD OF TRUTH

P.O. Box-80, Kakinada, A.P. 533 001

Ph : 0884 - 2363722

Editor :

Joshua Gootam

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటిక 24 — ఏప్రియల్ 2004 — సంచిక 2


## క్రైస్తవులు - బాప్తిస్మమిచ్చు యోహాను

(Christians and John the Baptist)

సృష్టి జరిగిన తరువాత మొదటి 2500 సం॥ల కాలములోను దేవుడు తన చిత్తమును వేర్వేరు గోత్రకర్తలకు బయలు పరచెను. ఆ గోత్రకర్తలు మరణించగానే వారి కీయబడిన ఆజ్ఞలు వారితో అంత మాయెను. తరువాత 1500 సంవత్సరముల పాటు మోషే ధర్మశాస్త్రము ద్వారా ఇశ్రాయేలీయులను తన కొరకొక ప్రత్యేక జనాంగముగా దేవుడు ఏర్పరచు కొనెను. పది ఆజ్ఞలతో కూడిన మోషే ధర్మశాస్త్రము యేసు క్రీస్తు యొక్క సిలువ యొద్ద అంత మాయెను.

అయితే బాప్తిస్మమిచ్చు యోహాను సంగతి యేమిటి? అతడు చేసిన బోధ, ఇచ్చిన బాప్తిస్మము ఇంకను అమలులో యున్నవా?

"దేవుని యొద్ద నుండి పంపబడిన మనుష్యు డొకడుండెను; అతని పేరు యోహాను" అనునది వాస్తవము. దేవునిచే పంపబడినవాడు గనుక అతడొక ప్రత్యేక పనిని జరిగించుటకు పంపబడెను.

క్రీస్తుకు పూర్వము ఇంచుమించు 800 సం॥ల కాలమున యెషయా అను ప్రవక్త ఈవిధముగ ప్రవచించెను: "ఆలకిం చుడి. అడవిలో ఒకడు ప్రకటించు చున్నాడు ఎట్లనగా...... అరణ్యములో యెహోవాకు మార్గము సిద్ధపరచుడి. ఎడారిలో మా దేవుని మార్గము సరాళము చేయుడి" (యెషయా 40:3). "ఇదిగో నాకు ముందుగా మార్గము సిద్ధపరచుటకై నేను నా దూతను పంపుచు న్నాను; మీరు వెదకు చున్న ప్రభువు అనగా మీరు కోరు నిబంధన దూత తన ఆలయ మునకు హఠాత్తుగా వచ్చును; ఇదిగో ఆయన వచ్చుచున్నాడని సైన్యముల కధిపతి యగు యెహోవా సెలవిచ్చుచున్నాడని" మలాకీ 3:1లో ప్రవచింపబడెను.

కొన్ని వందల సంవత్సరములకు పూర్వము చెప్పబడిన ప్రవచనముల నెర వేర్పుగా బాప్తిస్మమిచ్చు యోహాను యేసు క్రీస్తుకు ముందుగా వచ్చెను. "ఆ దినముల యందు బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చి, పరలోక రాజ్యము సమీపించి యున్నది. మారుమనస్సు పొందుడని యూదయ అరణ్యములో ప్రకటించుచుండెను. ప్రభువు మార్గము సిద్ధపరచుడి. ఆయన త్రోవలు సరాళము చేయుడని అరణ్యములో కేకవేయు నొకని శబ్దము అని ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడిన వాడితడే" యని మత్తయి 3:1-3లో వ్రాయబడెను. మార్కు 1:1-4; లూకా 3:1-6, యోహాను 1:23లను కూడ మీరు దయచేసి చదువండి.

"ఈ యోహాను ఒంటె రోమములు వస్త్రమును, మొలచుట్టు తోలుదట్టియు ధరించుకొనువాడు; మిడుతలును, అడవి తేనెయు అతనికి ఆహారము" (మత్తయి 3:4; మార్కు 1:6).

"ఆ సమయమున యెరూషలేము వారును, యూదయ వారందరును, యొర్దాను నదీ ప్రాంతముల వారందరును అతని యొద్దకు వచ్చి తమ పాపములు ఒప్పుకొనుచు, యొర్దాను నదిలో అతని చేత బాప్తిస్మము పొందుచుండిరి" (మత్త యి 3:5-6). మారుమనస్సు నిమిత్తము నేను నీళ్ళలో మీకు బాప్తిస్మ మిచ్చు చున్నాను; అయితే నావెనుక వచ్చుచు న్నవాడు నాకంటె శక్తిమంతుడు; ఆయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడను కాను; ఆయన పరిశుద్ధాత్మ తోను అగ్ని తోను మీకు బాప్తిస్మమిచ్చు నని అతడు బోధించెను (మత్తయి 3:11; మార్కు 1:4-8; లూకా 3:3, 21).

యోహాను మారుమనస్సును, ఉపవా సమును ప్రార్ధనను గూర్చి బోధించెను (మత్తయి 3:2, 8, 11, 9:14-15, లూకా

11:1). అతడు వ్యభిచారమును ఖండించెను (మత్తయి 14:3-4). సహవాసమును, సత్యమును, సంతృప్తిని అతడు బోధించెను (లూకా 3:10-14).

అంతేకాదు, అతడిచ్చుచున్న బాప్తిస్మము పాపక్షమాపణ నిమిత్తము అనియు (లూకా 3:3), దేవుని రాజ్యము ఆసన్నమై యున్నదనియు అతడు బోధించెను (మత్తయి 3:2).

ప్రజలు కనిపెట్టుచు ఇతడు క్రీస్తయి యుండునేమో యని అనుకొనుచుండగా యోహాను నేను క్రీస్తును కాను అని ప్రజలకు చెప్పెను (లూకా 3:15, 16). సరిగదా యేసు తన యొద్దకు రాగా "ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల యని" యేసును పరిచయము చేసెను (యోహా 1:29). యేసు తనకంటె గొప్పవాడనియు, తనకంటె ముందున్న వాడనియు, ఆయన దేవుని కుమారుడనియు, ఆయన పరిశుద్ధాత్మతోను, అగ్నితోను బాప్తిస్మమిచ్చు వాడనియు, ఆయన దేవుని చేత పంపబడిన వాడనియు, తాను కన్నవాటిని విన్న వాటిని గూర్చియు ఆయన సాక్ష్యమిచ్చు ననియు, ఆయన సాక్ష్యమును అంగీకరించిన వాడు దేవుడు సత్యవంతుడని ఒప్పుకొనుననియు, దేవుడు యేసును ప్రేమించి ఆయనకు కొలత లేకుండ ఆత్మ ననుగ్రహించెననియు, అందువలన ఆయన చేతికి సమస్తమును అప్పగింపబడెననియు, ఆయన యందు విశ్వాసముంచి విధేయత చూపువాడు ఆయన ద్వారా నిత్యజీవము పొందగలడనియు బాప్తిస్మమిచ్చు యోహాను యేసును గూర్చి బోధించెను (యోహాను 1:3).

"ఆ సమయమున యోహానుచేత బాప్తిస్మము పొందుటకు యేసు గలిలయ నుండి యొర్దాను దగ్గరనున్న అతని యొద్దకు వచ్చెను......... యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్ళలో నుండి ఒడ్డునకు వచ్చెను; ఇదిగో ఆకాశము తెరవబడెను, దేవుని ఆత్మ పావురమువలె దిగి తన మీదికి వచ్చుట చూచెను. మరియు ఇదిగో ఈయనే నా ప్రియకుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెను" (మత్త 3:13-17).

యేసుక్రీస్తు పాపము లేనివాడు గనుక పాపక్షమాపణ నిమిత్తము ఆయన బాప్తిస్మము పొందలేదు గాని నీతి యావత్తును జరిగించుటకు, అనగా దేవుని వాక్యమును నెరవేర్చుటకు బాప్తిస్మము పొందెను.

హేరోదు రాజు వ్యభిచార జీవితమును జీవించుచున్నందున యోహాను

అతనిని మందలింపగ అతడు చెరపట్ట బడెను. చివరకు తన తల నరకబడి చని పోయెను (మత్తయి 14:3-12). యోహాను చేసిన గొప్ప పనివలన అనేకులు దేవుని తట్టు తిరిగిరి. దేవుని రాజ్యము కొరకును, క్రీస్తు కొరకును, లోకమును అతడు ఆయత్తపరచెను. అతడు క్రీస్తుకు ముం దుగా మార్గదర్శకునిగా వచ్చెను. యేసు క్రీస్తు త్రోవను అతడు సరాళము చేసెను. క్రీస్తును గూర్చి అతడు సాక్ష్యమిచ్చెను.

యోహాను చెరలో వేయబడినది మొదలుకొని యేసు "పరలోక రాజ్యము సమీపించి యున్నది గనుక మారుమనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలి డెను" (మత్తయి 4:17). ఆయన హెచ్చ వలసి యున్నది. నేను తగ్గవలసి యున్నది యని యోహాను యేసును గూర్చి చెప్పెను (యోహాను 3:30). బాప్తిస్మ మిచ్చు యోహాను "మండుచు ప్రకాశించు దీపమై యుండెను. మీరతని వెలుగులో నుండి కొంత కాలము ఆనందించుటకు ఇష్టపడి తిరి. అయితే యోహాను సాక్ష్యము కంటె నాకెక్కువైన సాక్ష్యము కలదు" అని యేసు యూదులకు బోధించెను (యోహాను 5:35, 36). అట్లు యోహాను ఆరంభించిన పనిని యేసుక్రీస్తు కొనసాగించెను. యోహాను తగ్గిపోగా యేసుక్రీస్తు హెచ్చింపబడెను.

యేసుక్రీస్తు సిలువపై మరణించి, సమాధి చేయబడి పునరుత్థానుడయినంత వరకు బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క బాప్తిస్మము అమలులో ఉండెను. అయితే యేసు పునరుత్థానుడై లేచిన తరువాత తన అపొస్తలులకు ఒక గొప్ప ఆజ్ఞనిస్తూ "మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞా పించితినో వాటి నన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి" యని చెప్పెను (మత్తయి 28:19, 20); మార్కు 16:15-16). యేసు ఆజ్ఞాపించిన ఈ బాప్తిస్మము యోహాను ఇచ్చిన బాప్తిస్మము కంటె మిన్న యైనది, వేరైనది. యేసు ఆజ్ఞాపించిన ఈ బాప్తిస్మము అమలులోనికి రాగానే యోహాను బాప్తిస్మము అంతమాయెను. ఈ సంగతిని నిరూపించుటకు మనము అపొస్తలుల కార్యముల నుండి రెండు సందర్భములను చూచుకొందము.

అపొ.కా. 18:24-28లో చూచిన అపొల్లో యను విద్వాంసుడు అప్పటికి యోహాను బాప్తిస్మము మాత్రమే తెలిసి కొనినవాడై యేసును గూర్చిన సంగతులు

బోధించు చుండగా, ప్రిస్కిల్ల, అకులయను క్రైస్తవ దంపతులు అతని చేర్చుకొని దేవుని మార్గమును మరి పూర్తిగ అతనికి విశద పరచిరి యని తెలుసుకొనగలము.

అపొ.కా. 19:1-6లో చూచిన, పౌలు ఎఫెసునకు వచ్చి యోహాను బాప్తిస్మమునే ఎరిగి యుండిన కొందరు శిష్యులను చూచి, యోహాను తన వెనుకవచ్చు వానియందు, అనగా యేసునందు విశ్వాసముంచవలెనని ప్రజలతో చెప్పుచు మారుమనస్సు విషయమైన బాప్తిస్మమిచ్చెనని వారికి చెప్పెను. వారు ఆ మాటలు విని ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము పొందిరి.

యోహాను మారుమనస్సు విషయమైన బాప్తిస్మమును ఇస్తే యేసు ఆజ్ఞాపించినది పాపక్షమాపణ నిమిత్తమైన బాప్తిస్మము (అపొ.కా. 2:38). ఒకడు రక్షింపబడవలె నంటే యేసునందు విశ్వాసముంచి, పాపముల విషయమై మారుమనస్సు పొంది, యేసును నోటితో ఒప్పుకొని, యేసు ఆజ్ఞాపించిన బాప్తిస్మమును పొందవలెను. క్రీస్తు రెండవ రాకడ వరకు ఇది అమలులో యుండును.

రక్షింపబడిన ప్రతివారిని ప్రభువు తన సంఘముతో చేర్చును అని వాక్యము చెప్పు చున్నది. బాప్తిస్మ మిచ్చు యోహాను అతడి చ్చుచున్న బాప్తిస్మమునకు గురుతుగా ఒక సంఘమును స్థాపించినట్లు వాక్యము ఎక్క డను చెప్పుటలేదు. సరిగదా క్రీస్తు రాజ్యము లేక క్రీస్తు సంఘము ఆసన్నమైయున్నదని బోధించుచు, ప్రజలను అతడు క్రీస్తు స్థాపించబోవు సంఘమునకు సిద్ధపరచెను. అతడు చనిపోయిన కొన్ని నెలల తరువాత యేసు "నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవు" అని చెప్పెను (మత్తయి 16:18). ఆ సంఘము అపొ.కా. 2వ అధ్యాయములో, పెంతెకోస్తు నాడు స్థాపించబడెను. యేసు నందు విశ్వసించి, బాప్తిస్మము పొందినవారు అందు చేర్చబడిరి. వారు క్రైస్తవులనబడిరి (అపొ.కా. 11:26). గాని బాప్తిస్మము పొందినందున బాప్టిస్టు లనబడలేదు. ఏలయనగా బాప్తిస్మమిచ్చు యోహాను ఎన్నడూ ఒక సంఘమును స్థాపించలేదు.

- జాషువా గూటం

❄ ❄ ❄ ❄

# గొప్ప విందు

(Great Supper)

యేసు ప్రభువు ఒక విశ్రాంతి దినమున పరిసయ్యుల అధికారులలో ఒకని యింటికి వెళ్లాడు. పిలువబడిన వారు భోజన పంక్తిని అగ్రపీఠములు ఏర్పరుచుకొనుట ఆయన చూచారు. తన్ను తాను హెచ్చించు కొనువాడు తగ్గింపబడును. తన్నుతాను తగ్గించు కొనువాడు హెచ్చింపబడునని ఆయన వారికి బోధించారు. మరియు చిన్న చిన్న సాకులు చెప్పి మానవులు పరలోక అర్హతను ఎట్లు కోల్పోవుదురో తెలియ జేయడానికి ఆయన లూకా 14:16-24లో ఈ ఉపమానమును చెప్పారు :

"ఒక మనుష్యుడు గొప్ప విందు చేయించి అనేకులను పిలిచెను. విందు కాలమందు అతడు-ఇప్పుడు సిద్ధమైయున్నది రండని పిలువబడిన వారితో చెప్పుటకు తన దాసుని పంపెను. అయితే వారందరూ ఏక మనస్సుతో నెపములు చెప్ప సాగిరి. మొదటివాడు – నేనొక పొలము కొనియున్నాను. అవశ్యముగా వెళ్లి దాని చూడవలెను. నన్ను క్షమింపవలెనని నిన్ను వేడుకొను చున్నాననెను. మరి యొకడు – నేను అయిదు జతల యెడ్లను కొని యున్నాను; వాటిని పరీక్షింప వెళ్లుచున్నాను; నన్ను క్షమింప వలెనని వేడుకొనుచున్నాననెను; మరి యొకడు-నేనొక స్త్రీని వివాహము చేసికొన్నాను; అందుచేత నేను రాలేనననెను. అప్పుడా దాసుడు తిరిగి వచ్చి యీ మాటలు తన యజమానునికి తెలియజేయగా, ఆ యింటి యజమానుడు కోపపడి – నీవు త్వరగా పట్టణపు వీధులలోనికి సందులలోనికి వెళ్లి, బీదలను అంగహీనులను కుంటి వారిని గ్రుడ్డివారిని ఇక్కడికి తోడుకొని రమ్మని ఆ దాసునితో చెప్పెను. అంతట దాసుడు-ప్రభువా, నీవాజ్ఞాపించినట్టు చేసితినిగాని యింకను చోటున్నదని చెప్పెను. అందుకు యజమానుడు – నా యిల్లు నిండునట్లు నీవు రాజమార్గములలోనికి కంచెలలోనికి వెళ్లి లోపలికి వచ్చుటకు అక్కడి వారిని బలవంతము చేయుము; ఏలయనగా ఆ మనుష్యులలో ఒకడును నా విందు రుచి చూడడని మీతో చెప్పుచున్నాననెను".

దేవుని రాజ్యము భోజనము పానములతో అవిష్కరించబడతాదని యూదులు అనుకొనేవారు (15 వచనం). దేవుని రాజ్యములో భోజనము చేయువాడు ధన్యుడని ఒకడు ఆయనతో అనగా యేసు ఆత్మీయ విషయాల్లో కుంటుబడుచున్న మానవుని ఆసక్తిని గూర్చి ఈ ఉపమానంలో

తెలియజేస్తూ ఆ యాసక్తిని రేకెత్తింప జూచారు.

ఒక మనుష్యుడు గొప్పవిందు చేయించాడు. దానిలో అందరికి సరిపడినంత సమృద్ధి యున్నది. క్రీస్తు సువార్త కూడ సర్వసమృద్ధియైనది. అది నమ్ము ప్రతివానికి (అతడు యూదుడేమి అన్యుడేమి) రక్షణ కలుగజేయుటకు దేవుని శక్తియై యున్నది (రోమా 1:16). విందు చేయించిన మనుష్యుడు తానే పిలవలేదు గాని తన దాసునితో పిలిపించాడు. ఆయన అనేకులను ఆహ్వానించాడు. అన్నీ సిద్ధమైనవి గనుక రండని ఆయన పిలువ నంపాడు. గాని పిలువబడినవారు నెపములు చెప్పసాగారు. ఇంకా వింత యేమంటే వారు ఏక మనస్సుతో నెపములు చెప్పసాగారు. వారు చెప్పిన నెపములు విచిత్రముగా యున్నవి.

మొదటి వాడు నేనొక పొలము కొని యున్నాను, అవశ్యముగా వెళ్లి దాని చూడాలి గనుక కన్ను క్షమించుమని సాకు చెప్పాడు. అతడుద్దేశించిన పని మంచిదేగాని ఆత్మీయ సంగతులకు బదులు భౌతిక సంగతులకు ప్రాముఖ్యత ఇచ్చుట వలన పాపములో బడ్డాడు. మొదట చూడకుండా మనుష్యులు దేనిని సాధారణంగా కొనరు. పొలమును కొన్నా యితడు దానిని చూడడానికి తరువాత వెళ్ల వచ్చును. గాని యిప్పుడే ఆ పని చేయాలన్నాడు. మొదట మనం దేవుని రాజ్యమును నీతిని వెదకాలి. దేవునికి మన జీవితంలో ప్రధమ స్థానం ఇయ్యాలి (మత్త 6:33).

మరియొకడు నేను అయిదు జతల యెడ్లను కొని యున్నాను. వాటిని పరీక్షింప వెళ్లుచున్నాను. గనుక నన్ను క్షమించుమని సాకు చెప్పాడు. ప్రాముఖ్యమైన పనే చేసాడు. గాని ఆత్మీయ విషయాల కొరకు తన వ్యాపారాన్ని ఒక రోజు వెనుకకు వేసుకోలేక పోయాడు. ఈ జీవ సంబంధమైన విచారములు మన ఆత్మీ జీవితాన్ని అణచి వేస్తాయి. మన జీవితం కొనసాగించబడు నిమిత్తం ఆయావృత్తులు కొనసాగించడం మంచిదే. గాని దేవుని కీయవలసిన సమయాన్ని మన వృత్తికే యిస్తే పరలోకంలో ప్రవేశించే అర్హతను పోగొట్టుకొంటాము.

మరియొకడు నేనొక స్త్రీని వివాహము చేసి కొన్నాను అందుచేత రాలేనన్నాడు. అంటే, నా విందు నేను చేసికొనుచున్నాను, గనుక నీ విందుకు రాలేనన్నాడు.

వీరిలో ప్రతివాడు తన వ్యాపారము నిమిత్తమో లేక వినోదము నిమిత్తమో తన సొంత ఏర్పాటు చేసికొన్నాడు. దానిలో తన మిత్రుని గూర్చిగాని అతడేర్పరచిన విందును గూర్చి గాని యేమి ఆలోచన

లేదు. ఈరోజుల్లో కూడ ఇదెంత సత్యమో. ప్రతివాడు తన సొంత పనిలో నిమగ్నుడై యున్నాడు. తన పొరుగువారిని గూర్చిగాని, దేవుని గూర్చిగాని, ఏ విధమైన చింతన లేక యున్నాడు. మన ఆస్థిని, వ్యాపారమున్, సాంఘిక స్థాయిని ప్రభువు కంటె ఎక్కువ ప్రేమించరాదు. ప్రభువు పనిలో అవి అడ్డు రాకుండ చూచుకోవాలి. యేసు ప్రభువు ఇట్లు చెప్పాడు: "ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్నదమ్ములను అక్క చెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింప కుంటే వాడు నా శిష్యుడు కానేరడు" (లూకా 14:26).

పిలువ బడిన వారు నిరాకరించగా యాజమానుడు బీదలను అంగహీనులను కుంటి వారిని గ్రుడ్డివారిని తోడుకొని రమ్మని చెప్పాడు. దాసుడు అట్లు చేసి యింకను చోటున్నదని చెప్పాడు. అందుకు యాజమానుడు నా యిల్లు నిండునట్లు నీవు రాజ మార్గములోనికి కంచెలలోనికి వెళ్లి లోపలికి వచ్చుటకు అక్కడి వారిని బలవం తము చేయుమని చెప్పాడు.

దేవుని రాజ్యములోనికి ఎంతమంది వచ్చినను, ఇంకా చోటు ఉంటాది. "కావున మేము ప్రభువు విషయమై భయము నెరిగి మనుష్య లను ప్రేరేపించు చున్నాము" అని పౌలు చెప్పాడు (2 కొరింధి 5:11). దేవుని రాజ్య ములో ఈనాడు నీకు కూడ చోటు న్నది. యేసు ప్రభువును నమ్మి, మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొంది ఆయన సంఘమైన రాజ్యములో ప్రవేశించుమని ఈనాడు ప్రభువు పేరిట మిమ్మును ప్రేరేపించు చున్నాము. ఏలయ నగా ఆయన పిలుపు ను నిరాకరించిన వాడెవడును ఆయన విందును రుచి చూడడు !!

✍ - జాషువా గూటం

❄ ❄ ❄ ❄



క్రీస్తు సంఘములు సమర్పించుచున్న **'సత్యవాణి'**

టి.వి.కార్యక్రమములను ప్రతి మంగళవారం ఉదయం 6:30 గం॥లకు

**మాటీ.వి.** లోను మరియు ప్రతి శనివారం ఉదయం

6:30 గం॥లకు **తేజ** ఛానల్ లోను చూడండి.



# నీవు ఏ శాఖకు చెందిన వాడవు?

(మత్తయి 15:13)

"పరలోకమందున్న నా తండ్రి నాటని ప్రతి మొక్క పెల్లగింపబడును."

1960లో నా కుటుంబం మరియు నా సహ దైవసేవకుని కుటుంబం కలసి జర్మనీ నుండి పాకిస్థాన్ వైపు ప్రయాణిస్తుండగా మాకు ఒక ఆసక్తికరమైన అనుభవం ఎదురైనది. లెబానోను సరిహద్దు వద్ద మా పాస్‌పోర్టులను వారు యధావిధిగా పరిశీలుస్తుండగా "మీరు ఏ పని చేస్తారు" అని మమ్మల్ని ప్రశ్నించారు. దానికి సమాధానంగా మేము దేవుని వాక్యోపదేశ కులం అని చెప్పగానే వారు మీరు ఏ శాఖకు చెందినవారు? కేథలిక్ క్రైస్తవులా లేకా ప్రొటెస్టాంట్ క్రైస్తవులా అని అడిగారు. ఇలాంటి ప్రశ్న మా 32 ఏళ్ళ ఆసియా పరిచర్యలో ఎన్నో సార్లు మళ్ళీ మళ్ళీ వినవలసి వచ్చినది. అసలు దీనికి కారణాలు ఏమిటో గమనిద్దాం.

అసలు ఇలాంటి ధోరణి ఎక్కడ నుండి ఉద్భవించినది. దేవుని వాక్యము నుంచి మాత్రం పుట్టినవి కావు. అపొస్తలుడైన పౌలు క్రైస్తవులైన ఎఫెసియు లకు వ్రాస్తూ "శరీర మొక్కటే ఆత్మయు ఒక్కటే ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి" అని చెప్పెను (ఎఫెసీ 4:4). మరియు ఆయన సంఘ పెద్దల యొద్ద సెలవు తీసుకుంటూ చేసిన ప్రసంగంలో (అపొ.కా. 20:28-29) "దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులునుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చి యు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి. నేను వెళ్ళిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నాకు తెలియును, వారు మందు కనికరింపరు అని చెప్పెను". ఈ హెచ్చరిక క్రీ.శ. 300లో నెరవేరినది. కారణం మానవులు దేవుని వాక్యం నుండి వైదొలగి తమ సొంత విధానాలను, ఆచారాలను అవలంబించి ఈ హెచ్చరిక నిజమౌటకు కారణమయ్యారు.

16వ శతాబ్దంలో కొంతమంది మత పెద్దలు రోమన్ కేథలిక్ విధానంలోని క్రూరత్వాన్ని భరించలేక తిరుగుబాటు చేసి పొటస్టాంట్లుగా ఉద్భవించారు.

సాధారణంగా ఇప్పుడు క్రైస్తవులు

అనంగానే మీరు కేథలిక్కా లేక ప్రొటెస్టాంటా అని అడగటం సాధారణ మయి పోయింది. కాని బైబిలు మాత్రం ఎప్పుడు ఇటువంటి విధానాల బట్టి మాట్లాడ లేదు. కేవలం మానవులు ఈ రకమైన శాఖలు లేదా విధానాలు మొలకెత్తు టకు కారుకులైనారు.

కానీ ప్రియ సహోదరి, సహోదరు లారా మనం జాగ్రత్తగా గమనించి నట్లైతే ఈ విధానాలను దేవుడు విత్తాడా లేక మాన వుడా? అనే విషయాన్ని ఆలోచించ గలుగు దాం.

ఎన్నో మతశాఖలు – ఆదాము నుంచి మనకు పాపము వారసత్వముగా సంక్రమిం చినదని, కనుక బాప్తిస్మము తీసుకోవాలని బోధలు చేస్తూ ఉంటారు. ఐతే దేవుని యొక్క బోధ ఇదా? అలాగైతే మనము బైబిలులో ఈ వాక్యం చదివి ఉండాలి కాని వెదకిన ఇటువంటి ఏ అంశం మనకు కన్పిం చదు. కనుక ఇది ఖండింప దగినది. పాపము వారసత్వము కాదని బైబిలు ఖచ్చితముగా చెబుతుంది (యెహెజ్కేలు 18:20). క్రొత్త నిబంధన ఏమి చెబుతుందంటే ఒకడు సువార్త విని నమ్మి బాప్తిస్మము పొంద వలెనని చెబుతుంది (మత్తయి 16:15, 16).

రక్షణ నిమిత్తము బాప్తిస్మము అవ సరము లేదని చాలమంది చెబుతారు. ఐతే దేవుని కుమారుడు రక్షణ నిమిత్తము బాప్తిస్మము అవశ్యమని చెబుతారు. ఇది మనకు మార్కు 16:15, 16, అపొ.కా. 2:38లో కన్పిస్తుంది. అపొస్తలుడైన పౌలు 1 పేతురు 3:21లో బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నదని చెబుతారు.

మీరు ప్రభురాత్రి ప్రతి ఆదివారం పాల్గొంటారా? లేక ఏదో నెలకు ఒకసారి రెండుసార్లా లేక సంవత్స రంలో ఒకటి రెండు సార్లు పాలు పొందు తారా?

కానీ బైబిలు మనకు స్పష్టంగా ఏమి చెబుతుందంటే ప్రతి ఆదివారం అనగా వారంలో మొదటి రోజున తప్పకుండా ఆయన జ్ఞాపకార్థం దీనిని ఆచరించవలసిన దిగా తెలుస్తోంది (అపొ.కా. 20:7).

ముగింపు : నీవు మరి ఏ శాఖకు చెందుతావు? నేను ఏ శాఖకు చెందను. కానీ నేను ఆత్మలను రక్షణలోనికి నడిపించే ప్రభువైన క్రీస్తు సంఘమునకు చెంది నవాడిని.

✍ - గోర్డన్ హోగన్

❄ ❄ ❄ ❄

# మత్తయి 11:28-30

యేసు ప్రయాసపడి భారము మోస కొనుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేసెదను. నేను సాత్వికుడును, దీనమనస్సు గలవాడను కనుక మీ మీద నా కాడి ఎత్తికొని నా యొద్ద నేర్చుకొనుడి, అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును. ఏలయనగా నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నవి అని చెప్పెను. మన జీవితాల్లోని తొందరలను, బాధలను, మన పాప భారమును నుండి విడుదల కలుగ జేయుటకు ఆయన తన చెంతకు రమ్మని ఆహ్వానించుచున్నారు. ఆయన రక్తము మన పాపములను కడిగి మనలను భద్రపరుస్తుంది. "ఆయన మిమ్మును గూర్చి చింతిం చుచున్నాడు. కనుక మీ చింత యావత్తు ఆయ మీద వేయుడి" (1 పేతురు 5:7). ఆయన ఈ మానవాళికి ఏది అవసరమో ఏది ఉపయోగకరమో అవన్ని సృజించెను. ఆయన మానవుని సృష్టించక మునుపు మానవుడికి ఆహ్లాదం కలిగించుటకు పక్షుల ను, జంతువులను, చెట్లను సృష్టించెను. సృష్టి తరువాత వారు పాపము చేసేంతవరకు కూడ వారి జీవితము ఎంతో హాయిగా సుళువుగా గడిచి పోయేది. ఎప్పుడైతే దేవుని వాక్కుని ధిక్కరించారో వారి భారము అధికమాయెను. మరల దేవుడు మనలను తన అధీనంలోకి పిలిచి మన భారమును తగ్గించుటకు రెండు షరతులను పెట్టినాడు.

*1. ఆయన చెంతకు రావలెను*

*2. ఆయన నుండి తెలిసికొనవలెను.*

యేసు క్రీస్తు పరిచర్యలు మనం చూసినట్లయితే ఎవరతే ఆయన చెంతకు వచ్చి యున్నారో వారు ఆశీర్వదింపబడినట్లు తెలుస్తుంది. రోగులు స్వస్థపరచబడ్డారు. గ్రుడ్డి వారు చూపు పొందారు. అపవిత్రాత్మ పట్టిన వారు విడుదల పొందారు. ఆయన యొద్దకు వచ్చిన వారు ఆశీర్వదింపబడ్డారు. ఆయన వాక్యమును వినుటకు వచ్చిన 5000 మందికి 5 రొట్టెలు 2 చేపలను ఆశీర్వదించి వారికి భోజనము పెట్టెను. ఆయన దీవెన కొరకు మనము ఆయన చెంతకు వెళ్ళాలి.

ఐతే దేవుని యొద్దకు మనం ఎలా వెళ్ళగలం? "ఎక్కడ నా పేరిట ఇద్దరు ముగ్గురు కూడుకొందరో అచ్చట నేనుం దునని" సెలవిచ్చెను (మత్తయి 18:20).

కనుక ఎక్కడైతే ఇద్దరు ముగ్గురు

ఆయన నామమున కూడకుందురో వారి మధ్య యేసును కనుగొనగలం. అప్పుడు మన కళ్ళు మూసుకుని ప్రార్ధన చేసినపుడు అయన చెంతకు మనం వెళతాం. మనం బైబిలు తెరచుట ద్వారా అయన చెంతకు వెళతాం. "దేవుని యొద్దకు రండి అప్పుడు అయన మీ యొద్దకు వచ్చును" (యాకోబు 4:8).

రెండవదిగా అయన నేర్చు కోమని ఆయన చెబుతున్నారు. అయన పరిచర్య ద్వారా భూమిపైనున్న అనేక జనాంగముల కు ఆయన బోధించెను. "బోధకుడా నీవు దేవుని యొద్ద నుండి వచ్చిన బోధకుడ వని మేమెరుగుదుము" అని నికోదేము యోహాను 3:2 చెబుతాడు. అయ న్నుంచి మనం గ్రహించినపుడు మన జీవితం మన భారం మొత్తం ఎంతో తేలికగా అనిపిస్తాయి. ఆయన మనకొరకు ఉంచిన మాదిరి నుండి అయన బోధనల నుండి మనము నేర్చుకోవాల్సిన అవసరం ఉంది (1 పేతురు 2:21). క్రొత్త నిబంధన గ్రంధ ంలో మనం ఆయన బోధనలు కనుగొనగలం. మనము ఆయన ఈ భూమి మీద జీవించిన జీవితం నుంచి ఎన్నో సంగతులను గ్రహించవచ్చు.

అయన పన్నెండేళ్ళ ప్రాయంలో ఆయన తల్లి ఆయన్ను బోధకుల మధ్య తర్కించుచు వారడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చుట చూచినది. వాళ్ళు ఆయన జవాబులకు వారు ఎంతో ఆశ్చర్య చకతులైరి (లూకా 2:42-47). అయన 12 ఏళ్ళ ప్రాయంలో లేఖనాలయందు జ్ఞానము కలిగినవాడై యుండెను. లేఖనాల యందు జ్ఞానము కలిగియుండుటకై ఆయనను అనుసరించవలెను.

"నిర్మలమైన మనస్సాక్షి కలిగిన వారై మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సాత్వికము తోను, భయముతోను సమాధానము జెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండుడి." అని పేతురు 1 3:15 ద్వారా తెలుస్తుంది. మనము దేనికైన సమాధానము చెప్పేవారిగా ఉండాలి. మరియ అయన్ను వెదకుచు వచ్చి ప్రశ్నించగా ఆయన మీరేల నన్ను వెదకుచుంటిరి? నేను నా తండ్రి పనుల మీద నుండవలెనని మీరెరుగరా? (లూకా 2:49) అని సమాధానము జెప్పెను. తన తండ్రి పని చేయుటకు యేసు ఈ లోకమునకు వచ్చెను. యోహాను సువార్తలో ఏమంటారంటే "నేనాయన చిత్తమును నెరవేర్చి ఆయన ఇచ్చిన పనిని ముగించుట నా పని అని అంటారు కాని మనం మన పని చూసుకుంటాం కానీ ప్రభువైన యేసు మన కప్పగించిన పని గుర్తు చేసుకోము

(ఫిలిపీ 2:21).

మత్తయి సువార్త 4వ అధ్యాయములో ఆయన 40 రోజుల ఉపవాసము తరువాత కూడా సాతాను అయన్ను శోధించుచున్నట్టు మనం చూస్తాం. సాతాను అయన్ను 3 విధాలుగా శోధించింది. అప్పుడు యేసు లేఖనాల ద్వారా సాతానును గద్దించి నట్లు దానిని ఎత్తు గడలను ఎదుర్కొన్నట్టు మనం చూస్తాం. "కాబట్టి దేవునికి లోబడి యుండుడి అపవాదిని ఎదురించుడి" (యాకోబు 4:7). "నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను" అని కీర్తనకారుడైన దావీదు అంటాడు (119:11). మనము దేవుని వాక్యము ద్వారా అపవాదిని ఎదుర్కొనాలని తెలుసుకోవాలి లేకపోతే దానికి మనం దాసులమవుతాం అని పేతురు గ్రంథంలో మనం చూస్తాం.

ప్రభువైన యేసు ఈ భూమిపైన నున్నప్పుడు ఆయన ఎంతో మందికి బోధించారు, ఎంతో మంది రోగులను స్వస్థపరిచారు మరియు ప్రార్థనలో ఆయన ఎక్కువ సమయం గడిపేవారు. అయన ప్రాతః కాలమందు ప్రార్థించేవారు. అయన అపొస్తలలను ఎన్నుకొనక ముందు అయన రోజుంతా ప్రార్థించినట్టు మనం చూడగలం. ప్రభువైన యేసు అయన అపొస్తులులను కూడా ఎప్పుడు ప్రార్థన చేయమని ప్రోత్సాహించేవారు. ప్రార్థన అంతా పరలోక తండ్రితో మన సత్సాంబంధాలు కలిగి యుండటమే. ప్రార్థన మన జీవితానికి ఎంతో బలమైనది.

మానవుల కొరకు అయన ఎంతో దయ కలిగినటువంటివాడు. "అయన మేలు చేయుచు అపవాదిచేత బాధింపబడిన వారినందరిని స్వస్థపరిచెను" (అపొ.కా. 10:38) (మత్తయి 6:35). యేసు అ గొప్ప జనసమూహమును చూచి, వారు కాపరి లేని గొఱ్ఱెలవలె ఉన్నందున వారి మీద కనికరపడి వారికి అనేక సంగతులను బోధించెను.

ఒకసారి యేసు గలిల సముద్రము యొద్ద నున్న పర్వతముపై బోధించి ఎంతో జనాంగమును స్వస్థపరచెను. "అప్పుడు యేసు అయన శిష్యులను పిలచి ఈ జనులు నేటికి మూడు దినముల నుండి నా యొద్దనున్నారు. వారికి తిననేమియు లేదు గనుక వారి మీద కనికరపడుచున్నాను. వారు మార్గములో మూర్ఛపోవుదురేమో అని వారిని ఉపవాసముతో పంపివేయుటకు నాకు మనస్సు లేదని వారితో చెప్పెను" (మత్తయి 15:32). అయన నుండి మనము కనికరమును, దయను

నేర్చుకొవలసి యున్నది.

ప్రభువైన యేసు మరణామగునంతగా తన్ను తాను తగ్గించుకొని విధేయత కలియున్నందు వలన అన్ని నామముల కంటె పై నామమును తండ్రియైన దేవుడు ఆయనకు దయచేసెనని అపొ.పౌలు చెబుతాడు. అయన ఈ లోకమునకు అయన తండ్రి చిత్తప్రకారము వచ్చెను. "ఆయన కుమారుడై యుండియు, తాను పొందిన శ్రమలవలన విధేయత నేర్చుకొనెను తనకు విధేయులైన వారికందరికిని నిత్యరక్షణకు కారకుడాయెను" (హెబ్రీ 5:8,9). మనము ఈ ఆజ్ఞకు విధేయులమైనట్లైతే దేవుడు మనలను ఆశీర్వాదిస్తారు. ఎవరైతే అవిధేయత కలిగినవారై యుంటారో వాదు శిక్షార్హులు.

యేసును గూర్చి వ్రాయలంటే ఈ లోకములోని గ్రంథము లేమీ చాలవు అని యోహాను చెప్పాడు. ఆయన మనమాదిరి. ఆయనను మనం వెంబడించాలి అయన సత్యము, జీవము. మనము అనుసరించుటకు ఆయనే మార్గము. ఆయన ఆహ్వానమును పొందినవారై మనము అయన చెంతకు వెళ్ళి అయన నుండి మనము నేర్చుకుందాం. ఆయన నుండి మనము గ్రహించుకోలేనట్లయితే మనము మంచిని పొందలేం. క్రైస్తవులు క్రీస్తు యొక్క అనుచరులు: శిష్యులు తమ గురువు యొద్ద నుండి నేర్చుకుంటారు కనుక మనము మన గురువైన యేసు క్రీస్తు నుండి నేర్చుకోవాలి. అయన్నుంచి నేర్చు కుని ఇతరులను మనం బోధించాలి (మత్తయి 28:20). "ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు; వినువాడును రమ్ము అని చెప్పవలెను" (ప్రక 22:17). ఆయన పొండి అని చెప్పకముందు మనం ఆయన యొద్దకు వెళ్లవలెను.

✍ - కలిత గూటం, కాకినాడ.

❄ ❄ ❄ ❄

# దేవుని సంతోషపరచున దేది?

(What plea ses God?)

దేవునిని సంతోష పరచుటకు మానవులు చేసిన అనేకమైన ప్రయత్నములతో మానవ చరిత్ర నిండి యున్నది. అట్టి ప్రయత్నములలో కొంత మంది సఫలులైరి, మరికొంత మంది విఫలులైరి.

లోకమును సృజించిన కొన్ని సంవత్సరముల తరువాత యిద్దరు సోదరులు దేవునికి బలులు అర్పించారు. వారిలో

హేబెలు తాను అర్పించిన బలి ద్వారా దేవునిని సంతోషపరచెను. మరియొక సహోదరుడు కయీను తాను అర్పించిన బలి ద్వారా దేవునిని సంతోష పరచలేక పోయెను (ఆది. కా. 6:7, 8).

ఇశ్రాయేలీయులలో మొదటి రాజైన సౌలు దేవుని శత్రువులైన అమాలేకీయులను ఒక యుద్ధమందు ఓడించెను. సౌలును, అతని పరివారమును ఆమాలేకీయుల పశువులలో మంచి వాటిని నిర్మూలము చేయక దేవునికి బలి అర్పించుట కొరకు వాటిని మిగిల్చిరి. ఈ కార్యము దేవునికి ఎంతో ఎక్కువైన సంతాపము కలుగ జేయుట వలన సౌలు చేతి నుండి ఆయన రాజ్యమును తీసివేసెను.

రాజైన దావీదు కాలములో దేవుని మందసము గిబియా నుండి ఒక బండి మీద తీసుకు రాబడెను. బండిని నడుపు చున్న వారిలో ఉజ్జా అను నతడు ఎడ్లకు కాలు జారి నందున దేవుని మందసమును చేతితో పట్టుకొనెను. ఈ కార్యము దేవునికి అయిష్టతను కలిగించెను గనుక ఉజ్జా అక్కడనే దేవుని మందసము నొద్ద పడి చనిపోయెను (2 సమూయేలు 6:3, 7).

ఈ భూమి మీద యేసు ఆయన సంఘమును స్థాపించిన తరువాత సంఘ సభ్యులందరు వారికి కలిగిన ఆస్తులన్నిటిని సమిష్టిగా అనుభవించు చుండిరి. భూములైనను, ఇండ్లయినను కలిగిన వారందరు వాటిని అమ్మి, వాటి సొమ్మును అపొస్తలుల ద్వారా ఎవరి అక్కరకొలది వారికి పంచి యిచ్చు చుండిరి. అననీయ, సప్పీరా అను యిరువురు భార్య భర్తలు వారికి కలిగిన పొలమును అమ్మి దాని వెలలో కొంత సొమ్మును అపొస్తలుల యొద్దకు తీసికొని వచ్చిరి. ఈ విధముగ చేయుట దేవునికి అయిష్టతను కలిగించి నందున వారిరువు రును మరణించుటకు కారణమైనది (అపొ.కా. 4:34, 5:10).

క్రీస్తు సంఘము యింకను బలపడక ముందే కొంత మంది యూదులు క్రైస్తవులను హింసించుటకు ప్రారంభించిరి. వారిలో తార్సు వాడైన సౌలు వారి గృహముల లోనికి వెళ్లి, వారిని బంధించి, చెరసాలలో వేయించు చుండెను. ఈ విధముగ చేయుట దేవుని చిత్తమని అతడు నమ్మి ఆలాగు చేయుచుండెను. తన పనులు, ప్రయత్నములు మాను కొనుమని, వాటిని మార్చుకొనుమని పరలోకము నుండి యేసు ప్రభువే మాట్లాడి మూడు దినముల మట్టుకు సౌలును గ్రుడ్డి వానిగ చేసెను (అపొ. కా. 9:1-9).

ఈ పై ఉదాహరణలను మనము గమనించు నప్పుడు దేవునిని సంతోష పరచుట సాధ్యమేనా? అనే భావన కలుగును. మానవ జ్ఞానమును బట్టి చూచిన

యెడల ఈ పై అంశము లన్నిటిని బట్టి దేవుడు సంతోషించి యుండవలసిన అభిప్రాయము మనకు కలుగును. వారు కూడ వారి క్రియలను బట్టి దేవుడు సంతోషించి యుండుననే అభిప్రాయమే కలిగి యుండవచ్చును. వారి వారి క్రియల వలన దేవుని సంతోష పరచలేక పోయిరని వారికెట్లు తెలియును? దేవునిని యెట్లు సంతోష పరచగలమో మనకెట్లు తెలి యును?

దేవునికి మనము విధేయుల మగుట ద్వారా దేవునిని సంతోషపరచ గలమనే విషయము మనకు తెలియును (యిర్మి యా 7:23; 1 సమూయేలు 15:22, అపొ. కా. 5:29). ఈ విషయము మనము మనస్సు నందుంచుకొని పైనుదహరించిన విషయములను మరి యొకసారి పరిశీలిం చుదము.

హేబెలు అర్పించిన బలి దేవుని యొక్క ఆజ్ఞ ప్రకారము అర్పించబడెను. ఆ బలి విశ్వాసమును బట్టి అర్పింపబడెను. దేవుని వాక్యము వినుట ద్వారా విశ్వాసము కలుగును. (హెబ్రీ 11:4; రోమా 10:17).

నోవహు, అతని కుటుంబము జల ప్రళయము నుండి రక్షింపబడిరి. ఎందు కనగా, నోవహు దేవునికి విధేయుడై ఆయన మాట ప్రకారము ఓడను నిర్మించెను (హెబ్రీ 11:7).

రాజైన సౌలు అమాలేకీయుల పశువు లలో మంచి వాటిని బలి అర్పించుటకు ఉంచుట ద్వారా దేవునికి అవిధేయు డయ్యెను. అమాలేకీ యుల సంబంధించిన దానిని దేనినైనను సర్వనాశనము చేయు మని సౌలు రాజుకు దేవుడాజ్ఞాపించెను (1 సమూయేలు 15:31).

దేవుని మందసమును ఉజ్జాపట్టు కొనుట ద్వారా ఉజ్జా దేవుని ఆజ్ఞను అతిక్ర మించెను. మందసమును వేరొక ప్రదేశము నకు తరలించుటకు దేవుని చేత యేర్పాటు చేయబడిన వారిలో ఉజ్జాఒకడు. పరిశుద్ధ మైన దానిని ముట్టకూడదని దేవుని ఆజ్ఞ కలదు (సంఖ్యా 4:15).

అననీయ, సప్పీరాలు వారికి కలిగిన ఆస్తిని అమ్మి అవసరతలలో యున్న వారికి సహాయము చేయుట వలన వారు మరణిం చ లేదు. కాని వారికి కలిగిన సొమ్ము నంతటిని పూర్తిగా యిచ్చితిమని బొంకుట వలన వారు దేవునికి అవిధేయులైరి (సామెతలు 6:16-19; లూకా 18:20; మత్తయి 12:37).

తార్సువాడైన సౌలు దేవుని చిత్తప్రకా రము చేయుట లేదని తాను గ్రహించిన వెంటనే తన జీవిత విధానమును మార్చు కొని తన శేష జీవితము నంతయు దైవ చిత్తానుసారముగ జీవించెను (అపొ.కా. 9:1-30; 1తిమోతి 4:6-8).

అనేక మంది దేవునిని సంతోష పరచ తలంచెదరు కాని దేవునిని సంతోష పరచుట యెట్లో వారు గ్రహింపరు. వారి దృష్టికి మంచి అని తలంచిన దంతా దేవునికి అంగీకారమే యని తలంచెదరు. వారు దేవుని యందు ఆసక్తి గల వారే కాని అది జ్ఞానాను సారమైనది కాదు. వారు దేవుని నీతి నెరుగక తమ స్వనీతి నాధారము చేసికొని దేవుని నీతికి లోబడ లేదు (రోమా 10:2, 3). దేవుని వాక్యమైన బైబిలును చదివి దేవునిని యెట్లు సంతోష పరచగలమో తెలుసుకొని అట్టి విధముగ చేస్తే దేవునిని సంతోష పరచుచున్నామని మనము తెలిసి కొనగలము.

✍ - సుజీ ఫ్రెడంక్స్

❄ ❄ ❄ ❄

# ప్రభురాత్రి భోజనము

## (The Lord's Supper)

ప్రభురాత్రి భోజనం ప్రతి ఆదివార మున ఆచరించదగ ఆరాధనాం శములలో ఒకటి. ఆదివారమే ప్రభువు దినము. ప్రభురాత్రి భోజనమును ప్రభువే ప్రతిష్ఠిం చారు. అందువలన అది దైవజనితమే. మరియు క్రైస్తవారాధనకు అది కేంద్ర బిందువై యుండెను. "యేసు ఒక రొట్టె పట్టుకొని దాని నాశీర్వదించి విరిచి తన శిష్యుల కిచ్చి - మీరు తీసికొని తినుడి; ఇదినా శరీరమని చెప్పెను. మరియు ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి - దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నారక్తము అనగా పాపక్షమా పణ నిమిత్తము అనేకుల కొరకు చిందింప బడుచున్న నిబంధన రక్తము" అని చెప్పెను (మత్తయి 26:26-28).

కల్వరిలో లోకపాపముల నిమిత్తము క్రీస్తు తన ప్రాణమును బలియిచ్చినందుకు సాక్ష్యముగా రొట్టె ద్రాక్షారసము లీయబడి నవి. తత్ఫలితముగా ప్రతిసారి క్రైస్తవులు ప్రభురాత్రి భోజనములో పాలు పొందు నపుడెల్లా క్రీస్తు యొక్క అపారమైన త్యాగమును జ్ఞాపకం తెచ్చుకొందురు. అపో.పౌలు యిట్లు వ్రాసాడు: "మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలు పుచ్చు కొనుటయేగదా? మనము విరుచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలు పుచ్చు కొనుట యేగదా? మనమందరము ఆ యొకటే రొట్టెలో పాలు పుచ్చుకొనుచు

న్నాము. రొట్టె యొక్కటే గనుక అనేకుల మైన మనము ఒక్క శరీరమై యున్నాము" (1 కొరింథి 10:16-7). ప్రభురాత్రి భోజనము ఒక సహవాసము.

మరల 1 కొరింథీ 11:27-29లో పౌలు ఇట్లు వ్రాయుచున్నాడు: "కాబట్టి యెవడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో లేక ఆయన పాత్రలోనిది త్రాగునో వాడు ప్రభువు యొక్క శరీరమును గూర్చి యు రక్తమును గూర్చియు అపరాధియగును. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలెను. ఆలాగు చేసి ఆరొట్టెను తిని ఆపాత్రలోనిది త్రాగవలెను. ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు". ప్రభురాత్రి భోజనములో పాలు పొందువాడు ప్రభువుతో సహవాసము చేయుచున్నాడు. గనుక అతడు తన హృదయమును పరీక్షించుకొనవలెను. ఆరాధనలో క్రైస్తవుడు భయభక్తులు కలిగి యుండవలెను. లేని యెడల రొట్టె ద్రాక్షా రసములలో పాలు పొందుట నిష్ప్రయోజనం. గనుక ప్రభురాత్రి భోజనం స్వీయ పరీక్ష వంటిదే.

క్రీస్తు రాజ్యములో ప్రభురాత్రి భోజనము నాచరించాలి గనుక, క్రైస్తవులు, క్రీస్తు సంఘ సభ్యులు ఆయనతో సహవాసము కలిగి యుండే గొప్పభాగ్యము గలవారు. ఆయన బల్లచుట్టుయుండి వారాయనతో సహవసింతురు. ఆయన ఇట్లు అన్నారు: "నా తండ్రి నాకు రాజ్యమును నియమించినట్లుగా నా రాజ్యములో నాబల్ల యొద్ద అన్న పానములు పుచ్చుకొనునట్లు... నేనును మీకు రాజ్యమును నియమించుచున్నాను" (లూకా 22:29-30). పరిశుద్ధులు అనగా క్రీస్తునందు విశ్వాసులైన సహోదరులే సంఘము, క్రీస్తు రాజ్యము (కొలొస్స 1:2, 13). క్రైస్తవులు ప్రభురాత్రి భోజనములో పాలు పొందుదురు ఏలయనగా "దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది" (ఎఫెసీ 1:7).

రొట్టె, ద్రాక్షారసములు నిజముగా క్రీస్తు యొక్క రక్త, మాంసమువలె మారిపోతాయనే సిద్ధంతాము క్రీస్తునుండి ఉద్భవించినది కాదు. అది కేవలము మానవ కల్పితమే. ప్రభురాత్రి భోజనములో రొట్టె క్రీస్తు మాంసముగాను ద్రాక్షారసము ఆయన రక్తముగాను నిజముగా మారిపోతాయనే అసత్య సిద్ధాంతాన్ని కేథలిక్కులు ప్రవేశపెట్టిరి. కాని బైబిలు మాత్రం అట్లు బోధించుటలేదు. ప్రభురాత్రి

భోజనము ఆత్మీయ చింతన గలవారికొక ఆత్మీయ విందు (1 కొరింథి 11:23-34).

క్రొత్త నిబంధన ప్రకారం మొదటి శతాబ్దపు క్రైస్తవులు ప్రభుదినమైన ఆదివారమున రొట్టె విరుచుటకు కూడు కొనుచుండిరి (అపో.కా. 20:7). నేటి మన ఆరాధన కూడా వారి మాదిరి ననుసరించి క్రొత్త నిబంధన ప్రకారముండవలెను.

చివరిగా క్రైస్తవులు ప్రభురాత్రి భోజనంలో పాలు పొందునప్పుడు, "ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు" (1 కొరింథి 11:26). నిజానికి ప్రభురాత్రి భోజనం సూక్ష్మమైన క్రైస్తవ ఆరాధనకు కేంద్రం, క్రీస్తునందలి విజయాన్ని ప్రకటించే ప్రతి ఆదివారం చేసే పండుగ !!

✍ - హేన్స్ డెడర్‌షేక్.

❄ ❄ ❄ ❄

# సమస్త జ్ఞానమునకు మించిన సమాధానము

(The Peace that Passeth all understanding)

"అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసు క్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలి యుండును" (ఫిలిప్పీ 4:7). సమస్త జ్ఞానమునకు మించిన సమాధానమనగా యేమిటి? దాన్ని గ్రహించుకొనడం అసాధ్య మైతే అది మనకున్నదో లేదో ఎట్లు ఎరుగు దుము? అదేమిటో మనకు తెలియక పోతే, గ్రహించుకోకపోతే అది మన హృదయ ములకు తలంపులకు కావలి ఎట్లుండును?

ఈ సందర్భముగా 'సమాధానము' అను మాట లూకా 2:14లో మొదటి సారిగా వాడబడింది. అక్కడ పరలోక దూతలు "సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానము కలుగును గాక అని దేవునికి స్తోత్రము చేయుచుండిరి."

తన కుమారుడు ఈ లోకములో జన్మించగా యుద్ధాలన్నీ అంతమైపోతాయని దేవుడు ప్రకటించలేదు. సరిగదా 33 సంవత్సరముల తరువాత "మీరు యుద్ధములను గూర్చియు యుద్ధ సమాచారములను గూర్చియు వినబోదురు" అని యేసు చెప్పెను (మత్తయి 24:6). దూతలు

ను, పౌలును చెప్పినట్టి సమాధానము యేసు క్రీస్తు ద్వారా కలుగును. "నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నానని" యేసు తన శిష్యులకు చెప్పెను (యోహాను 16:33). మానవుడు పాపము చేసినప్పుడు దేవుని యెదుట తన స్థానాన్ని కోల్పోయాడు. దేవుని తో సమాధానాన్ని కోల్పోయి మానవులు "పరదేశులును వాగ్దాన నిబంధనలు లేని పరజనులును, నిరీక్షణలేని వారును, లోక మందు దేవుడులేని వారునై యుండి క్రీస్తుకు దూరస్థులై యుండిరి" (ఎఫెసీ 2:12).

కొర్నేలి యింటివారికి చెబుతు పేతురు, "ఆయన ద్వారా సమాధానకరమైన సువార్త ప్రకటించి ఇశ్రాయేలీయులకు పంపిన వర్తమానమును మీరెరుగుదురు" అని చెప్పెను (అపో.కా. 10:36). ఒకడు క్రీస్తు సువార్తకు లోబడినప్పుడు, అతడు విశ్వాసమూలమున నీతిమంతుడుగా తీర్చబడి మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగి యుందుమని పౌలు చెప్పాడు (రోమా 5:1). మరల యేసు క్రీస్తే మన సమాధానమై యున్నారని ఎఫెసీ 2:14-15 చెప్పుచున్నది. ఒకడు క్రైస్తవుడైనప్పుడు క్రీస్తు సంఘములో లేని వారి వలెగాక అతడు సమాధానము కలిగినవాడై యుండును.

"క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలుచుండ నియ్యుడి. ఇందు కొరకే మీరొక్క శరీర ముగా పిలువబడితిరి" (కొలస్స 3:15).

నేను క్రీస్తు సువార్తకు లోబడి బాప్తిస్మము పొందినప్పుడు దేవునితో సమాధానపడితిని. అట్టి సమాధానము పొందగోరు ప్రతివాడు క్రీస్తు సువార్తకు లోబడవలెను.

- రే హాక్

సత్యవాణి రేడియో కార్యక్రమాలను ఆది, సోమ, బుధ, గురువారల్లో మధ్యాహ్నం 2:00 గంటలకు రేడియో శ్రీలంక ద్వారా వినండి. మీ బంధుమిత్రులకు విన్పించండి !!

గమనిక : సత్యవాక్కు కావలసినవారు సంవత్సరమునకు 50/- రూ॥లు చందా విధిగా పంపించవలయును.

SATYA VANI, P.O. BOX-80, KAKINADA - 533 001.

# సంక్షిప్త వార్తలు

సత్యవాణి టి.వి. కార్యక్రమాలు తేజ ఛానల్‌లోను, మాటివి లోను లక్షలాది ప్రజలు చూస్తు సత్యమును గ్రహించు చున్నారు. పలు పట్టణముల నుండి గ్రామముల నుండి తాము బాప్తిస్మము పొందినట్లు అనేక మంది ఉత్తరాలు వ్రాయుచున్నారు. అందులకై దేవునికి స్తోత్రము. సత్యవాణి రేడియో, టి.వి. కార్యక్రమాల కొరకు ప్రార్థించమనవి.

2004 మార్చి నెల మొదటిరోజు సోమవారం పల్లంకుర్రులో ఒకరోజు సువార్త స్తుతికూటము జరిగెను. పల్లంకుర్రులో నూతనముగా నిర్మించబడిన క్రీస్తు సంఘ ఆలయములో ఈ కూటము జరిగెను. పల్లంకుర్రు నుండి, పరిసరగ్రామముల నుండి అనేకులు ఆ కూటమునకు హాజరైరి. సోదరులు జాషువా గూటం గారు "దేవుడు పక్షపాతి కాడు" అను అంశముపై చక్కటి వాక్యోపదేశము గావించిరి. కూటము అనంతరం ముగ్గురు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. కొండుకుదురు, కె. జగన్నాథపురంలో పనిచేయుచున్న సోదరులు ఇశ్రాయేలు రాజు గారు పాటలు, ప్రార్థన కార్యక్రమములో సహకరించిరి. పల్లంకుర్రులో సోదరులు బూల యోహాను గారు అనేక సంవత్సరముల నుండి సత్యసువార్త చాటుచున్నారు. దేవుని కొరకు మంచి ఫలితములను సాధించు చున్నారు. కూటము అనంతరం జాషువాగారు కె. జగన్నాథపురంలో నూతనంగా నిర్మించబడిన క్రీస్తు సంఘ ఆలయమును పర్యవేక్షించిరి.

మార్చి 6వ తేది శనివారం రాత్రి రామచంద్రపురం కుమ్మర వీధిలో యున్న క్రీస్తు సంఘము యువకుల కూడిక ఏర్పాటు చేయుగా అనేక కాలేజీ, యూనివర్సిటీ విద్యార్థులతో ఆలయము నిండెను. స్థానిక సంఘ యువకులు చక్కని ఏర్పాట్లు చేసిరి. చక్కని కీర్తనలు పాడిరి. సోదరులు జాషువా గూటం గారు సత్యము దాని యొక్క ప్రాముఖ్యతపై మంచి వర్తమానము నందించిరి. హాజరైన వారి అనేక ప్రశ్నలకు బైబిలు నుండి జవాబుల నిచ్చిరి. హాజరైన వారందరు ఆత్మీయ మేలులను పొందిరి. చక్కటి యూత్ మీటింగ్‌ను ఏర్పాటు చేసిన సోదరులు యన్. ప్రసాద్‌గారు అభినందనీయులు.

మార్చి 3వ తేది బుధవారం మధ్యాహ్నం వడిశలేరులో ఏర్పాటు చేయబడిన కూటములో జాషువాగారు పాల్గొని వాక్య పరిచర్య చేసిరి. వడిశలేరులో సోదరులు కె. కిరణ్ కుమార్ గారు, వారి సోదరులు కిషోర్ గారు పనిచేయు చున్నారు.

మార్చి 12వ తేది రాత్రి దొడ్డిగుంటలో ఏర్పాటు చేయబడిన సువార్త కూటములో సోదరులు జాషువాగారు పాల్గొని వాక్యపరిచర్య చేసిరి. మార్చి 11, 12, 13 తేదీలలో

అక్కడ జరిగిన సువార్త కూటములలో సోదరులు వి. సుదర్శనరావ్, ఎ. విశ్వేశ్వరరావ్ గార్లు కూడ వాక్యోపదేశముగావించిరి. నాయకంపల్లిలో సోదరులు టి.సి.హెచ్. ఫెమింగ్స్, వారి కుమారుడు సైలస్ గారు పరిచర్య చేయు చున్నారు.

మార్చి 28వ తేది ఆదివారం సాయంత్రం జగ్గంపేట నెహ్రూ కోలనీలో ఏర్పాటు చేయబడిన కూటములో జాషువా గారు పాల్గొని వాక్యపరిచర్య చేసిరి. అక్కడ సోదరులు వై. విజయ కుమార్ గారు పనిచేయు చున్నారు. అటు తరువాత వారు కాండ్రకోట గ్రామమునకు వెళ్లి అక్కడ వాక్యపరిచర్య చేసిరి.

మార్చి 30వ తేది మంగళవారం ఉదయం వాడపర్రులో ఏర్పాటు చేయబడిన కూటములో జాషువా గారు సతీసమేతముగా పాల్గొని వాక్యపరిచర్య చేసిరి. ఉప్పలగుప్తం, బడుగు వారిపేట గ్రామముల నుండి వచ్చిన సహోదరులు కూడ అందు పాల్గొనిరి. కూటము అనంతరం ముగ్గురు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. వాడపర్రులో సోదరులు డి. రంగారావు గారు వాక్యపరిచర్య చేయుచున్నారు.

RNI Regd. No. 69973/98
Postal Regd. No. VM/KD/02

From:
SATYA VAKKU
P.O. Box 80,
Kakinada - 533 001

To

Edited & published by Joshua Gootam Printed by him at Satya Vani Publications, Sambhamurthy St. Kakinada-533 004.